# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 13 జులై , 2025 | పేజీలు : 06



వివరాలు మెయిన్‌లో

**నార్కెట్‌పల్లి బస్‌డిపోను దత్తత తీసుకొని డిపోకు పూర్వ వైభవం తీసుకొస్తాం**

## పొరపాటుగా ప్రమాదాలు చేస్తే

# డ్రైవింగ్ లైసెన్స్ రద్దు

### నిర్లక్ష్యంగా..వాహనం ఫిట్నెస్ లేకపోవడం వల్లనే ప్రమాదాలు

### రూ.8 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఎసిటి భవన నిర్మాణానికి మంత్రులు పొన్నం ప్రభాకర్,కోమటిరెడ్డి శంకుస్థాపన

**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి:** పొరపాటుగా ప్రమాదాలు చేస్తే అవసరమైతే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసేలా భవిష్యత్తులో చర్యలు చేపట్టనున్నమని రాష్ట్ర రవాణా, బీసీ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వాహనాల వెనకవైపు రిఫ్లక్టర్ రేడియం స్టిక్కర్లను తప్పనిసరిగా వేసుకునే విధంగా జీవో తీసుకురానున్నమని ,అలాగే డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు.శనివారం మంత్రి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి కేంద్రం సమీపంలోని దండంపల్లి వద్ద 8 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనం నడపడం, వాహనం ఫిట్నెస్ లేకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని తగ్గించేందుకు



ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ఉపయోగపడుతుందని అన్నారు.మనిషికి జబ్బు చేసినప్పుడు సీటీ స్కాన్ తీసిన విధంగానే ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లో సాంకేతిక పరికరాల సహాయంతో సుమారు15 అంశాలలో వాహనం రోడ్డుపై తిరిగేందుకు పనికి వస్తుందా లేదా అన్నది నిర్ధారిస్తుందని తెలిపారు. రవాణా రంగంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకురావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్కటి 8 కోట్ల రూపాయల వ్యయంతో17 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు రవాణా శాఖ ద్వారా స్క్రాపింగ్ పాలసీని తీసుకువచ్చామని, ఏటీసీ వల్ల ప్రతి వాహనం వాహన సారధి పరిధిలోకి వచ్చే విధంగా తెలంగాణను వాహన సారధిలో భాగస్వామ్యం చేశామని, ట్రాఫిక్ అవేర్నెస్ లో భాగంగా ట్రాఫిక్ అవేర్నెస్ క్యాంపుల నిర్వహణ, పాఠశాలల్లో విద్యార్థులకు క్లబ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు వలన 20 నెలల్లో 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని ,నల్గొండ జిల్లాకు 70 ఈ బస్సులు ఇవ్వగా, 10 బస్సులు నార్కెట్ పల్లికి,తక్కినవి ఇతర ప్రాంతాలకు తిప్పనున్నట్లు వెల్లడించారు. నార్కెట్ పల్లికి 80 కొత్త బస్సులు కావాలని, అలాగే నార్కెట్పల్లి కి నూతన డిపో ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని రవాణా శాఖ మంత్రితో విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ వాహనాల ఫిట్నెస్ సరిగా లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రమాదాల నివారణలో భాగంగా జిల్లాలో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం సంతోషమని, జిల్లా యంత్రాంగం తరఫున ఏటీసికి అవసరమైన సహకారం ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీవాణి,నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రవాణా శాఖ కమిషన్ చంద్రశేఖర్, విశ్రాంత ఆర్టీవో మోహన్ రెడ్డి ,ఆర్టిఓ మెంబర్లు రాజిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# దొడ్డా నారాయణ అడుగుజాడల్లో నడుద్దాం




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** దొడ్డా నారాయణరావు మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ఎస్ రెడ్డి అన్నారు. నారాయణ రావు మృతి పట్ల సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నైజాం కు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నారాయణరావు చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి లెనిన్, గుండె రవి, ప్రద్యుమ్న రెడ్డి, చింత ధన లక్ష్మి, శివ రాత్రి వీరయ్య, ఎస్.కె మదార్ తదితరులు పాల్గొన్నారు.

### నారాయణ రావు మృతి పట్ల మండలి చైర్మన్ గుత్తా సంతాపం

కోదాడ నియోజకవర్గ పరిధిలోని చిలుకూరులో అనారోగ్యంతో మృతి చెందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లా సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి, చిలుకూరు మాజీ ఎంపీపీ దొడ్డా నారాయణరావు మృతిపట్ల తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.ఆయన పోరాటపటిమని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి, తెలంగాణ సాయుధ రైతంగ పోరాట యోధులు దొడ్డ నారాయణరావు తుది శ్వాస విచారణ, ఆయన మృతికి సిపిఎం జిల్లా కమిటీ సంతాపం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

### నారాయణసేవలు మరువలేనివి : బంటు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పార్టీ, పేదల అభివృద్ధికి ఉమ్మడి నల్లగొండ జిల్లా సీపీఐ మాజీ కార్యదర్శి దొడ్డ నారాయణ సేవలు మరువలేనివని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. దొడ్డ నారాయణ మృతి పట్ల ఆయన ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపి మాట్లాడారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఆయన వెంట సూర్యాపేట జిల్లా సీపీఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, నల్లగొండ జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, సూర్యాపేట జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డ వెంకటయ్య, జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యుడు మండవ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, సీనియర్ కమ్యూనిస్టు నాయకులు దొడ్డా నారాయణరావు మృతి సిపిఐ కి తీరనిలోటు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, పట్టణ కార్యదర్శిబూర వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మబిక్షం భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, దోరేపల్లి శంకర్, గుగులోతు రాజారామ్, నిమ్మల ప్రభాకర్, రేగటి లింగయ్య, ధీకొండ శ్రీనివాస్, ఎండిపాషా ఖమ్మంపాటి అంతయ్య, బూర సైదులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/మోటకొండూర్ :** కామ్రేడ్ దొడ్డ నారాయణ రావు ఆశయాలను కొనసాగిస్తూ ఆయన అడుగుజాడల్లో యువత నడవాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. ఆయన శనివారం మోటకొండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో దొడ్డ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి గాదేగాని మాణిక్యం, యువజన సంఘం నాయకులు బోలగాని అశోక్, సునీల్ కుమార్, సీనియర్ నాయకులు గాజుల స్వామి బిక్షపతి, ముత్యాలు, నాగరాజులు పూలమాలలు వేసి సంతాపం తెలియజేస్తూ విప్లవ జోహార్లు అర్పించారు.





## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/మునుగోడు:** మండలంలోని పలివెల గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు పంతంగి యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు సిపిఐ గ్రామ శాఖ తరపున శనివారం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతిని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోసుకొండ లింగయ్య, మాజీ ఎంపీపీ మాధగోని సాయిలు, మహిళా నియోజకవర్గ నాయకురాలు మాధగోని సత్తమ్మ, మాజీ కార్యదర్శి గోసుకొండ కృష్ణయ్య, గ్రామ శాఖ కార్యదర్శి ఆనగంటి నరసింహ, సహాయ కార్యదర్శి వరి కుప్పల రాజు,ఏఐవైఎఫ్ మండల ఉపాధ్యక్షులు గోసుకొండ మల్లేష్, గోసుకొండ మారయ్య, జెట్టి మల్లయ్య, పంతంగి స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలు పోయినా స్పందించరా..?



**ప్రజాపక్షం/మునుగోడు:** మండలంలోని చీకటిమాడి గ్రామ పరిధిలోని రాజీవ్ నగర్ గ్రామంలో గత వారం రోజుల కిందట విద్యుత్ వైర్లు తెగి నేలనపడ్డాయి గమనించిన రైతులు తెగిపడిన విద్యుత్ వైర్లను సరిచేయాలని దానితోపాటు గ్రామంలో లూజు లైన్ల సమస్యను పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు ఆ గ్రామ లైన్మెన్‌కు మొరపెట్టుకున్నారు. సమస్యను పరిష్కరించాల్సిన విద్యుత్ అధికారులు తమకేమీ పట్టనట్లుగా ఇవాళ రేపు అంటూ కాలయాపన చేస్తున్నారు. తెగిపోయిన విద్యుత్ వైర్లకు విద్యుత్తు సంభవిస్తుండడంతో అటువైపుగా వెళ్లాలంటే రైతులు భయాందోళనకు గురవుతున్నారు. మా ప్రాణాలు పోతే తప్ప విద్యుత్ సమస్యలు పరిష్కరించరాని అధికారులపై రైతులు మండిపడుతున్నారు. రైతుల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని వి ద్యుత్ అధికారులు నిద్రమత్తుని వీడుకొని తెగిపడిన వి ద్యుత్ వైర్లను సరిచేయాలని రైతులు వేడుకుంటున్నారు.

## గిరిజన ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శిగా నాగేశ్వర్‌రావు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** దేవరకొండ డివిజన్ గిరిజన ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శిగా కొండమల్లేపల్లి మండల విద్యాధికారి రమావత్ నాగేశ్వర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఉద్యోగ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన ఉద్యోగుల అభివృద్ధి కొరకై ఎల్లప్పుడు కృషి చేస్తానని అన్నారు. ఉద్యోగ సంఘం నాయకులు నాగేశ్వర్‌రావును ఘనంగా సన్మానించారు. నియోజకవర్గం బంజారా సేవ సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్, నియోజకవర్గ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు కొట్యానాయక్, గోపాల్‌సింగ్, చందర్‌నాయక్, పాపానాయక్ పాల్గొన్నారు.



## పెద్దిరెడ్డి గణేష్ పౌర సన్మాన సభను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్‌లో నేడు ఆదివారం సాయంత్రం జరిగే సుధా బ్యాంక్ ఎండి పెద్దిరెడ్డి గణేష్ పౌర సన్మాన అభినందన కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖులు, మేధావులు, సంగీత అభిమానులు, కళాకారులు సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు, వ్యాపార వాణిజ్య వర్గాలకు చెందిన వారు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సుధాకర్ పివిసి ఎండి, సుధా బ్యాంకు చైర్మన్, ఆహ్వానకమిటి అధ్యక్షులు మీలా మహదేవ్ అన్నారు. శనివారం సుధా బ్యాంకు నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పెద్దిరెడ్డి గణేష్ గత 20 సంవత్సరాలుగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ కళామ తల్లికి అనేక రకాలుగా సేవ చేస్తున్నారని, అనేక మంది కళాకారులను సూర్యాపేటకు తీసుకవచ్చి వారి ద్వారా త్యాగరాయ ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారని అటువంటి కళామ్మతల్లి ముద్దుబిడ్డను సన్మానించుకోవడం మనందరికి గర్వకారణమన్నారు. పెద్దిరెడ్డి గణేష్‌కు ఎన్‌టిఆర్ స్మారక అవార్డు రావడం చాల గర్వించదగ్గ విషయమని, స్వర్గీయ నందమూరి తారక రామారావు గొప్ప నటుడు అని కళామ్మతల్లికి ఎనలేని సేవ చేశారని తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా తెలియజేశారని అన్నారు. అటువంటి మహానుభావుని అవార్డు రావడం నిజంగా సంతోషకరమని వారు చెప్పారు. పెద్దిరెడ్డి గణేష్ సన్మానం అంటే అది సూర్యాపేటకు చేసుకున్న సన్మానంగా భావించాలని ఈ సన్మాన కార్యక్రమంలో ప్రముఖ సినీగేయ రచయిత వాగ్దాటి అనంత శ్రీరామ్ రావడం మన అదృష్టంగా భావించాలని, అనంత శ్రీరామ్ సందేశం కూడా వినడానికి పెద్ద సంఖ్యలో రావాలని అన్నారు. గతంలో పెద్దిరెడ్డి గణేష్ సూర్యాపేట పట్టణానికి సుద్దాల అశోక్‌తేజ, ఎస్పీ బాలసుబ్రమణ్యం, గొల్లపూడి మారుతిరావు, తనికెళ్ల భరణి వంటి ప్రముఖులను తీసుకుని వచ్చి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారని, గత 20 ఏళ్లుగా సుధాబ్యాంకు ద్వారా త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. గణేష్ సన్మాన మహోత్సవానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆహ్వాన కమిటి సభ్యులు పెద్దిరెడ్డి రాజా, కక్కిరేణి చంద్రశేఖర్, తోట శ్యామ్‌ప్రసాద్, అప్పం శ్రీనివాసరావు, డాక్టర్ మిన్న శివరామ కృష్ణ, సాయిరెడ్డి, కోటేశ్వరి, బొలిశెట్టి మధు, తోట సత్యనారాయణ, శ్రీనివాస్‌నాయుడు పాల్గొన్నారు.

## వాట్సాప్‌కు వచ్చే లింకులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** పీఎం కిసాన్ యోజన ఎస్బిఐ రివార్డ్స్ ఏపీకే ఫైల్స్ ల పేరుతో వాట్సాప్ కు వచ్చే లింకులతో ప్రజలు జాగ్రత్తా ఉండాలని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో పీఎం.కిసాన్ యోజన ఎస్బిఐ రివార్డ్స్. వంటి నకిలీ మొబైల్ అప్లికేషన్లను వాట్సాప్, టెలిగ్రామ్, సోషల్ మీడియా ద్వారా పంపే లింకులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాటిని క్లిక్ చేసి మోసపోవద్దని జిల్లా ఎస్పి సూచించారు. ఈ మధ్య కాలంలో కొంత మంది సైబర్ నేరగాళ్లు పీఎం. కిసాన్, స్బి. రివార్డ్ అనే ఏపీకి. ఫైల్స్ వాట్సాప్, టెలిగ్రామ్, సోషల్ మీడియా ద్వారా పంపిస్తున్నారు. పొరపాటున ఇలాంటి లింక్స్ క్లిక్ చేసి అప్లికేషన్ ఇన్స్టాల్. చేశారంటే మీ ఫోన్ హ్యాక్ అయి వినియోగదారుడి ఫోన్ లో గల ఓటీపీ లు, బ్యాంక్ వివరాలు వ్యక్తిగ త వివరాలు చోరీ వారి అధీనంలోకి వెళ్తాయి అన్నారు. ఆపై బాధితుడి వాట్సాప్ ఖాతాను హైజాక్ చేసి, అదే నకిలీ లింక్ ను అతని ఫోన్ లో ఉన్న కాంటాక్ట్స్ లకు ఆటోమేటిక్ గా పంపిస్తుందనీ,ఈ మోసాలకు సంబందించి ఇప్పటికే పలు కంప్లైంట్స్ నమోదయ్యాయి అన్నారు. ఈ మోసాల ద్వారా బాధితులు ఆర్థిక నష్టాలు, అక్రమ లావాదేవీలు డేటా గోప్యతా ఉల్లంఘనలను ఎదుర్కొన్నారని ఇలాంటి నకిలీ ఏపీకి. ఫైల్స్ మోసాల బారిన పడకుండ జాగ్రత్త పడి టోల్ ఫ్రీ నంబరుకు కాల్ చేసి రిపోర్ట్ చేయగలరని సూచించారు.

## వికలాంగులకు 5శాతం రిజర్వేషన్లు కల్పించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రభుత్వ పథకాల్లో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త వెంకన్నయాదవ్, ఎమ్మార్పీఎస్ జాతయీ నాయకులు దైద సత్యంలు అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వికలాంగులకు రూ.6వేల పెన్షన్, స్థానిక సంస్థల ఎన్నికల్లో 5శాతం రిజర్వేషన్ కల్పించాన్నారు. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలవుతున్నా ఇప్పటివరకు వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ పథకాల్లో 5శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈనెల 14న నల్లగొండలో నిర్వహించే చేయూత పింఛన్‌దారుల జిల్లా సదస్సుకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరార. కార్యక్రమంలో బీజేపీ జనరల్ సెక్రటరి ఎడ్ల రమేష్, వీహెచ్‌పీఎస్ నాయకులు చైతన్య, మాజీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, నాయకులు వజ్రగిరి అంజయ్య, సయ్యద్‌ఫారుఖ్, రాచూరి సైదులు, వీరబోయిన సైదులు, మద్దికుంట్ల మాధవరెడ్డి, మదన్‌నాయక్, సుధాకర్, జోహార్, శీలం సైదులు, నరసింహా, రవినాయక్, వెంకన్న, సురేష్, సతీష్, నగేష్, ఎల్ల య్య, ప్రతాప్, నజీరొద్దిన ఇబ్రహీం పాల్గొన్నారు.



## తుంగతుర్తి నియోజకవర్గంలో అడుగుపెట్టే అర్హత సిఎంకు లేదు

**ప్రజాపక్షం/తుంగతుర్తి:** సిఎం రేవంత్‌రెడ్డికి తుంగతుర్తి నియోజకవర్గంలో అడుగుపెట్టే అర్హతలేదని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. ఏ ముఖం పెట్టుకుని తుంగతుర్తి నియోజకవర్గానికి వస్తున్నావ్.. మొదట కాళేశ్వరం జలాలు ఇచ్చి అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు. శనివారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగునీరు లేక రైతులు కంటి తడిపెట్టుకుంటున్నారని, వారి గోడు పట్టించుకోకుండా రేషన్‌కార్డుల పంపిణీ పేరుతో తుంగతుర్తి నియోజకవర్గానికి సిఎం రేవంత్‌రెడ్డి రావడం సరైంది కాదన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో రూ.1200 కోట్ల అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ఆయన దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ఎమ్మెల్యే మందుల సామేలు సొంత గ్రామం ధర్మారంకు వెళ్లి అక్కడ రైతులను అడిగితే తెలుస్తోందని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ రవీందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు రఘునందన్‌రావు పాల్గొన్నారు.

## ఐక్యమత్యంగా ఉన్నప్పుడే అభివృద్ధి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఐక్యమత్యంగా ఉన్నప్పుడే సంఘం అభివృద్ధి సాధ్యపడుతుందని మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షుడు, రాష్ట్ర కోశాధికారి కంచి సత్యనారాయణ అన్నారు. ఇటీవల రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికైన సందర్భంగా శనివారం మున్నూరుకాపు ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మున్నూరు కాపుల అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. పదవులు బాధ్యతలను పెంచుతాయని సంఘం అభివృద్ధికి కష్టపడి పనిచేసే వారికి పదవులు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు పందిరి వేణు, ఉపాధ్యాయులు అక్కి శ్రీనివాస్, పులిజాల విష్ణుకుమార్, అంబటి శ్రీనివాస్, శ్రీధర్‌కుమార్, మాలి సైదులు, ఆవుల శ్రీనివాస్, సోమగాని వెంకటమహేష్, బచ్చలకూరి వీరశేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆందోళ్ మైసమ్మ బోనాల మహోత్సవం

**ప్రజాపక్షం/చౌటుప్పల్:** చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం శివారులోని శ్రీ శ్రీ శ్రీ ఆందోల్ మైసమ్మ 20వ బోనాల మహోత్సవం సందర్భంగా శనివారం ఆలయ కార్యనిర్వహణ అధికారి మోహన్ బాబు, ఆలయ కమటి చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డిల చేతుల మీదుగా అమ్మవారికి పూజలు ప్రారంభించారు. మొదటి రోజు పురస్కరించుకుని అఖండ దీపారాధన, పుట్ట మన్ను గణపతి పూజ, పుణ్యావాచనం, లలితా సహస్రనామార్చన ఆరగింపు, హారతి, మంత్రపుష్పం, అన్నదాన కార్యక్రమము, సప్తశతి హోమము ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు బుర్ర స్వామి, అత్తాపురం అంజిరెడ్డి, చిట్టెంపల్లి జంగయ్య, కంచర్ల ప్రవీణ్ రెడ్డి, సోమ రాఘవేందర్ రెడ్డి, ఎలవర్తి రవీందర్, గుండ్ల అశోక్, ఎల్లంకి రమేష్ చారి, శ్రీమతి సంఘం యాదమ్మ మల్లేష్, ఫకీరు గణేష్ రెడ్డి, చేపూరి మహేష్, ఈదుదల లింగస్వామి, పబ్బు కిరణ్ గౌడ్, అర్చకులు శివప్రసాద్ శర్మ, సిబ్బంది ఏ సత్తిరెడ్డి పాల్గొన్నారు.



## అన్ని రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా చేసిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బిసిలకు అన్ని రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని బిఆర్ఎస్ మండల యువజన ప్రధాన కార్యదర్శి కర్నెకంటి రజినికాంత్ శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బిజెపిలు తోడు దొంగలలాగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేసులు, కోర్టులు, చట్టాలు అని కుంటి సాకులు చెబుతూ బిసిలకు అన్యాయం చేయాలని చూస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి సమాజం కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడం ఖాయం అని అన్నారు.

## ఉచిత బస్సులు కేటాయించాలి

**ప్రజాపక్షం/నాంపల్లి:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలని బిసి,ఎస్‌సి, ఎస్‌టి జేఏసీ జిల్లా నాయకులు తిరిగి సుధాకర్ మహరాజ్ అన్నారు. శనివారం ఆ సంఘం రాష్ట కమిటీ ఆదేశాల మేరకుఆ సంగం మండలం నాయకులతో కలిసి మండలం లోని తాసిల్దార్ కార్యాలయంలో చండూర్ ఆర్‌డిఓ శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ తెలంగాణ రాష్టం లో 26 వేల ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని వాటిలో 22 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని వీరిలో 90 పాఠశాలకు విద్యార్థులు దూరంగా నివాసం ఉంటున్నారని ప్రతి 30 మంది విద్యార్థులకి ఒక బస్సు కేటాయించి పాఠశాలకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల నాయకులు మోహన్, నరేష్, గిరి, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన ప్రమోద్ కుమార్



**ప్రజాపక్షం/భువనగిరి :** కాంగ్రెస్ పార్టీ సంసాదత నిర్మాణం కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సమావేశ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ, చేనేత పరిశ్రమలు శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరైయారు. భద్రాచలం కొత్తగూడెం జిల్లాకు సంబంధించి పట్టణ మండల బ్లాక్ జిల్లా కార్యవర్గం, ప్రభుత్వ నామినేటెడ్ పదవులకు సంబంధించి జిల్లా అధ్యక్షుడు స్థానిక ఎమ్మెల్యేలు జిల్లా మంత్రివర్యులు సమక్షంలో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి చల్ల వంశీ చంద్రారెడ్డికి దరఖాస్తులకు సంబంధించి పూర్తి వివరాలను కొత్తగూడెం భద్రాచలం జిల్లా అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండలంలోని మంగమ్మగూడెం గ్రామానికి చెందిన డప్పు యాదగిరి s/o డప్పు పుల్లయ్య, వయస్సు 46 వారు తేదీ 07/07/2025 తేదీన అకాల మరణం చెందారు. వారి కుటుంబానికి 1994 1995 బ్యాచ్ పూర్వపు విద్యార్థులు కుటుంబానికి రూ.80,116 ఆర్థిక సహాయం అందజేశారు.



## చూపులేని వారికి ప్రపంచాన్ని చూపించే అవకాశం



**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ సామాజిక సేవా భవనంలో ఏర్పాటు చేసిన నేత్ర దానంపై అవగాహన సదస్సును రాష్ట్ర అధ్యక్షులు జి. దామోదర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంద్రియా నామ్ నయనం ప్రదానం అంటూ మానవ జీవితంలో మరణించిన తదుపరి దానం చేసి,చూపులేని వారికి ప్రపంచాన్ని చూపించే అవకాశం కేవలము కంటి దానానికి మాత్రమే ఉందని తెలిపారు.ఈ దానాన్ని మరణించిన తదుపరి మామూలుగా ఐతే 68 గంటల వరకు,పార్థివ దేహాన్ని ఫ్రీజర్ బాక్సులో ఉంచితే 12 15 గంటల వరకు దానం చేయవచ్చు అని ఈ సమాచారాన్ని క్లబ్ జిఎస్టి కో ఆర్డినేటర్ లయన్ శంకర్ రెడ్డి, ఐ డొనేషన్ సెంటర్ కో ఆర్డినేటర్ చంద్ర శేఖర్ చిరునోముల కు తెలపగలరని చెప్పారు. అనంతరం స్వర్గస్తులైన 144 మంది నుండి 288 కర్నియా అను కంటి పొరలను సేకరించి 300 మందికి పైగా కార్నియల్ అంధులకు చూపునఅందించిన లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ చారిటబుల్ ట్రస్ట్,ఇండియన్ మెడికల్ అసోసియేషన్,ఐ డొనేషన్ సెంటర్ సిబ్బందిని అభినంచినారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి వెంకట్ రెడ్డి ,కార్యదర్శి జె శ్రీశైలం,భవన కమిటీ అధ్యక్షులు గాయం నారాయణ రెడ్డి,ఉపాధ్యక్షులు ఆంజనేయులు,కృష్ణయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి శంకర్ రెడ్డి, మండల అధ్యక్ష,కార్యదర్శిలు,లయన్స్ క్లబ్ ఆఫ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కె.వి ప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరినాథ్ కడిమి, మేనేజర్ డాక్టర్ పుల్లారావు, సభ్యులు డాక్టర్ ప్రనూష, డాక్టర్ నితీష, కోట సరిత, చంద్రశేఖర్ చిరునోముల, బచ్చల కూర జానీ, వేముల సాయికుమార్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ దామర యాదయ్య, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ కొనకంచి విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణను పరామర్శించిన ఎంపి, ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి యాదగిరిగుట్టలోని తన నివాసంలో విశ్రాంతి పొందుతున్న ఉప ముఖ్యమంత్రి పిఆర్వో దుడుక రామకృష్ణను శనివారం భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యలు పరామర్శించారు. రోడ్డు ప్రమాద సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా ఆరోగ్యంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి వెంట పిసిసి ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు బంధారపు బిక్షపతి, మాజీ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాండవుల సత్య ప్రకాష్, కళ్యెం జహంగీర్, ఇంజ నరేష్, ప్రశాంత్, కోల కృష్ణ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ మోసాలకు బిసిలు బలికావొద్దు

**ప్రజాపక్షం/డిండి;** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా సబ్బండ వర్గాల ప్రజలను మోసంచేస్తూ ప్రజా పాలన పేరుతో పబ్బం గడుపుకుంటున్నారని బిఆర్ఎస్ దేవరకొండ నియోజక వర్గ నాయకులు వడ్త్య రమేష్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో చట్టం చేయకుండా కేవలం రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్‌తోనే బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలా సాధ్యమవుతాయని ఆర్డినెన్స్ పేరుతో స్థానిక సంస్థల్లో బిసిలను మభ్య పెట్టి ఓట్లను కొల్లగొట్టే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం, సిఎం రేవంత్‌రెడ్డి చేస్తున్నారని అన్నారు. ఢిల్లీకి ఎన్ని సార్లు సిఎం వెళ్లిన బిసి రిజర్వేషన్ల చట్టభద్రత విషయాన్ని మాట్లాడలేదని కేవలం ఒకసారి జంతర్ మంతర్ వద్ద ధర్నా చేసి చేతులు దులుపుకున్నారని మళ్ళీ బిసి రిజర్వేషన్ల ఊసేత్తలేదని అన్నారు. బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని, అసెంబ్లీలో తీర్మాణం చేసాం కేంద్రం ఇవ్వలేదు అని తప్పు మాది కాదని, ఆర్డినెన్స్ ఇచ్చిన కేంద్రం అమలు చేయలేదని, బిఆర్ఎస్ ఆర్డినెన్స్‌ను అడ్డుకుందని నేపం వేసి స్థానిక సంస్థల్లో బిసిలను మభ్యపెట్టి ఓట్లను దండుకోవాలనే ఆలోచనను బిసిలు పసిగట్టాలని, కాంగ్రెస్ మాయలో పడి మోసపోవద్దని అన్నారు. కాంగ్రెస్ 20 నెలల పాలనలో రైతులను, మహిళలను, విద్యార్థులను, వృద్ధులను మోసం చేసింది సరిపోక మరల బిసిలను మోసం చేయాలని చూస్తుందని వడ్త్య రమేష్ అన్నారు.

## పేకాట ఆడుతున్న నలుగురిపై కేసు

**ప్రజాపక్షం/ చింతపల్లి :** పేకాట ఆడుతూ నలుగురు వ్యక్తులు పోలీసులకు పట్టుబడ్డ ఘటన శనివారం మండల పరిధిలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం మేరకు మండల పరిధి లోని పోలెపల్లి రాంనగర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులపై ఎస్సై తన సిబ్బందితో కలసి రైడ్ చేశారు. ఈ రైడ్‌లో నలుగురు వ్యక్తులు పట్టుబడగా, వారి వద్ద నుండి రెండు మోటారు సైకిల్‌లు, నాలుగు సెల్‌ఫోన్లు, 10500 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై తెలిపారు. పట్టుబడిన వ్యక్తుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిస్తున్నట్లు రామ్మూర్తి తెలిపారు.



## పేదోడి సొంతింటి కళ సాకారం కోసమే ఇందిరమ్మ ఇండ్లు

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లిః** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదోడి సొంతింటి కళను సాకారం చేసే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించి, అట్టి నిర్మాణానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపనలను చేయడానికి గ్రామగ్రామాలకు విచ్చేయనున్నారు. ఈసందర్భంగా ఆదివారం మండలంలోని 26 గ్రామాలలో నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి కొబ్బరికాయలు కొట్టి శంఖుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఉ.8. 30ని.లకు ఎ.పి.లింగోటం,ఉ.9.00ని.లకు చెర్వుగట్టు, ఉ.9.30ని. లకు దాసరిగూడెం,ఉ.10.00ని.లకు ఎల్లారెడ్డిగూడెం, ఉ.10.30 ని.లకు శేరుబావిగూడెం,ఉ.11.00ని.లకు కొండపాకగూడెం, ఉ.11.15ని.లకు చౌడంపల్లి,ఉ.11.30ని.లకు ఎనుగులదోరి,ఉ. 11.45ని.లకు గోప్లాయిపల్లి,మధ్యాహ్నం 12.00 ని.లకు నార్కట్‌పల్లి, మధ్యాహ్నం 12.15 ని.లకు చిన్ననారాయణపురం, మధ్యాహ్నం 12.30 ని.లకు ఎం.ఎడవల్లి, మధ్యాహ్నం 12.45 ని.లకు పోతినేనిపల్లి, మధ్యాహ్నం 1.00 ని.లకు నెమ్మాని, మధ్యాహ్నం 1.30 ని.లకు తిరుమలగిరి, మధ్యాహ్నం 1.45 ని.లకు మాండ్ర, మధ్యాహ్నం 2.00 ని.లకు తొండల్లాయి, మధ్యాహ్నం 2.30 ని.లకు చిప్పలపల్లి, మధ్యాహ్నం 3.00 ని.లకు చిన్నతుమ్మలగూడెం, మధ్యాహ్నం3.15 ని.లకు అక్కెనపల్లి, మధ్యాహ్నం 3.30 ని.లకు బాజకుంట, సాయంత్రం 4.00 ని.లకు అమ్మనబోలు,సాయంత్రం 4.30 ని.లకు పల్లెపహాడ్, సాయంత్రం 5.00 ని.లకు బెండలపహాడ్,సాయంత్రం 5.30 ని.లకు నక్కలపల్లి, సాయంత్రం 6.00 ని.లకు శాపల్లి గ్రామాలలో శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ నుండి ప్రకటన విడుదల చేశారు.

## మారుమూల ప్రాంతాల ప్రజలకు అందుబాటులోకి బ్యాంక్ సేవలు



**ప్రజాపక్షం/ హాలియా:** మారుమూల ప్రాంతాల ప్రజలకు మరింత అందుబాటులోకి బ్యాంకు సేవలను అందించేందుకే హాలియాలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటు చేసినట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పరమశివం, జోనల్ హెడ్ సునీల్ కుమార్ చుగ్ అన్నారు. శనివారం హాలియాలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్రాంచ్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ బ్యాంకు ద్వారా మారుమూల ప్రాంతాల ప్రజలకు రుణాలు మరింత సులభంగా అందించేందుకు తమ బ్రాంచ్ ను ఇక్కడ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయదారులకు, వ్యాపారులకు అన్ని రకాల సేవలు అందించడమే లక్ష్యంగా తమ బ్రాంచ్ ను ప్రజల ముందుకు తీసుకువచ్చినట్లు చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ హెడ్ అరవింద్ కల్రా, రైస్ మిల్లర్స్ జిల్లా గౌరవ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి, జనరల్ సెక్రెటరీ వెంకన్న, వైస్ ప్రెసిడెంట్ నాని కిషోర్ ,తీగల తిలక్ పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కూడా కంటి సమస్యలతో బాదపడొద్దనే తలంపుతో ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఐదవ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరానికి సంబంధించిన ఏర్పాట్లను స్థానిక నాయకులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. మర్రిగూడ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఇప్పటికే గ్రామాలలో టామ్ టామ్ వేయించి స్థానిక నాయకులు ప్రచారం నిర్వాహించారు.



## రూ. 1,11,111 విరాళం

ప్రజాపక్షం/దేవరకొండ; దేవరకొండ మండలంలోని తాటి కోల్ శ్రీ ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు శనివారం చలమల్ల లక్ష్మయ్య కుమారుడు చలమల్ల శ్రీనయ్య రూ. 1,11,111లను విరాళంగా అందించి ఉదారత చాటుకు న్నారు. దేవాలయ పునర్నిర్మాణానికి శ్రీనయ్య అందించిన ఈ ఆర్థిక సహాయం పట్ల ఆలయ కమిటి సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/బీబీనగర్ : ఆషాడం మాసం సందర్భంగా బీబీన గర్ మండలంలోని వెంకిర్యాల గ్రామంలో శ్రీ లక్ష్మి నర సింహ స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం అన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ పుట్ట వీరేష్ యాదవ్, వాడిచర్ల కృష్ణ యాదవ్, కె. బాలకృష్ణ, మని, నరేష్, సాయి పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం



ప్రజాపక్షం/అడ్డగూడూరు: సిఎం రేవంత్ రెడ్డి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన సందర్భంగా అడ్డగూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ పెంపుతో బిసిలకు ఎలాంటి ఉపయోగం లేదు

ప్రజాపక్షం/ ఎర్రవల్లి : 43 శాతం రిజర్వేషన్ల పెంపుతో బీసీ సమాజాన్ని ఏ విధంగా చట్టసభల్లోకి తీసుకెళ్లారని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన రిజర్వేషన్ల పెంపుతో బీసీ సమాజం తమ నాయకులను పార్లమెంటు, అసెంబ్లీలోకి ప్రజాప్రతినిధు లను ఎన్నుకోలేరని అదేవిధంగా చట్టాలను తయారు చేయలే దని అన్నారు. శనివారం ఎర్రవల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. చట్టాలను తయారు చేయడానికి వీలుగా విధివి ధానాలను బీసీల ముందు బూచిగా చూపిస్తూ మసిభూసిన మారేడు కాయలను చేస్తున్నారని విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మణి కుమార్, జిల్లా కోశాధికారి సవారన్న, ఎర్రవల్లి మండల అధ్యక్షుడు రాముడు, సీనియర్ నాయకులు బుచ్చన్న, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదు



ప్రజాపక్షం/దేవరకొండ; స్థానిక సంస్థలను వాయిదా వేయడానికే బిసిల రిజర్వేషన్ డ్రామా అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవర కొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం పట్టణంలో జరిగిన విలేక రుల సమావేశంలో రవీంద్రకుమార్ మాట్లా డుతూ బిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, కామారెడ్డి బిసి డిక్ల రేషన్‌లో పేర్కొన్న ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చ లేదని ఆయన గుర్తు చేశారు. బిసి ఉపకులాల వర్గీ కరణ ఊసే లేదని, ఎంబిసిలకు మంత్రి వర్గం ఏర్పాటు ఏమైందని ప్రశ్నించారు. బిసి బిల్లు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలను ఘరానా మోసం చేస్తుందని అన్నారు. అఖిల పక్షం పెట్ట కుండా ఏకపక్షంగా చేయడం బిసిలను అన్యాయం చేయడమేనని, బిల్లు ఆమోదం కోసం కేంద్రం వద్ద రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్య క్షులు టివిఎన్‌రెడ్డి, వల్లపురెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ బాలయ్య, మాజీ వైస్ ఎంపిపిలు సుభాష్, సరిత నర్సింహ, ముత్యాలమ్మ, రాములు, ఆంజ నేయులు, జనార్ధన్‌రావు, రవికుమార్, రాజు, కృష్ణ, శ్రీను, మహేందర్, శంకర్, యాదగిరి, సత్యనారాయణ, సైదులు, శివ, రవి, కృష్ణ, తుల సిరామ్, వెంకట్, హరికృష్ణ, జయంత్, ప్రవీణ్, శ్రీశైలం, గణేష్, నార్య తదితరులు ఉన్నారు.

# కరాటే శారీరక దృఢత్వానికి దోహదం



ప్రజాపక్షం/చండూరు: కరాటే శారీరక దృఢ త్వానికి దోహదపడుతుందని చండూరు మున్సి పల్ మాజీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, గీత విద్యాలయం కరస్పాండెంట్ పోలోజు నర్సింహా చారి అన్నారు. జపాన్ కరాటే అసోసియేషన్ షోకెటన్ ఇండియా ఆధ్వర్యంలో 30మంది విద్యార్థులకు ఉచిత కరాటే శిక్షణ నిర్వహిం చారు .శనివారం చండూరులోని భవాని ఫంక్షన్ హాల్‌లో విద్యార్థులకు బెల్టుల పంపిణీ కార్య క్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ విద్యా ర్థులు చదువులతో పాటు అన్ని రంగాలలో రాణిం చాలని అన్నారు. కరాటే శరీర దృఢత్వంతో పాటు ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు కరాటే శిక్షణ తీసుకోవా లని సూచించారు. అనంతరం కరాటే మాస్టర్ కారింగు రవిని సన్మానించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ కారింగు రవి , నల్లరాజు సతీష్ కుమార్ , కురుపాటి సుదర్శన్ , ఐతరాజు మల్లేశం , బోడ శ్రీకాంత్ , గంట విజయ్ , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# చెత్తా చెదారంగా మారిన పరిసరాలు

ప్రజాపక్షం/ఉండవెల్లి : అధికారుల అశ్రద్ధ వల్ల గ్రామాల్లోనూ పరిసరాలు చెత్తాచెదారితో నిండి పోతున్నాయి. దిగువ ప్రాంతాల్లో మురికి నీరు నిల్వ చేరి ఈగలు దోమలు వ్యాప్తి చెందేందుకు అనువుగా మారాయి. నిత్యం గ్రామాల్లో పరిశుభ్ర కార్మికులు ఉన్న మూడు నెలలు నుంచి జీతాలు రాకపోవడంతో పనిమీద అశ్రద్ధ వహిస్తున్నారు. స్పెషలా అధికారులు నియమించిన పట్టించుకోక పోవడంతో పంచాయతీ కార్యదర్శులు కూడా గ్రామాల్లో సక్రమంగా ఉండకపోవడం అవసరాల నిమిత్తం గ్రామాలకు వచ్చి వెళ్ళిపోతున్నారు. తప్ప గ్రామాల్లో పంచాయతీలో ఉండి సమస్యను పరిష్కరించడం లో పూర్తిగా విఫలమయ్యారని విమ ర్శలు ఉన్నాయి. అలంపూర్ చౌరస్తా 44వ జాతీయ రహదారిమికి అనుకొని ఉంది. దూర ప్రాంతాల నుంచి వివిధ గ్రామాల్లోని ప్రజలు ప్రయాణికులు నిత్యం ఇక్కడికి చేరుకుంటారు. చౌరస్తాలో మేరికి నీరు నిలువ చేరి వర్షాల ప్రభావం వల్ల దుర్వాసన ఈగలు దోమలు వ్యాప్తి చెంది అపరిశుభ్రకు దారితీస్తుంది. చుట్టూ జాతీయ రహదారి. ముఖ్యమైన కూడలి యందు అనేక ప్రజలు రాకపోకలు ఉండడంవల్ల సమీ పంలో సుమారు పది కిలోమీటర్ల దూరం చుట్టూ పుల్లూరు గ్రామపంచాయతీకి కార్యదర్శి రెగ్యులర్ గా లేకపోవడం వలన పంచాయతీ పరిధిలో అనేక సమస్యలు కొట్టుమిటుతున్నాయి. గతంలో పంచాయతీ పరిధిలో అనేక సమస్యలు కొట్టుమి ఉతున్నాయి. గతంలో పంచాయతీ కార్యదర్శి ఏసీబీ అధికారులకు పట్టుబడి సస్పెండ్ కావడం తో పక్క గ్రామం నుంచి ఇన్చార్జిగా కార్యదర్శిగా నియమింప చేశారు. దీనితో ఆయన నిర్లక్ష్యం ధోరణి మూలంగా ఎక్కడ సమస్యలు అక్కడ ముఖగుతున్నాయని విమర్శలు ఉన్నాయి. ఇప్ప టికైనా ఉన్నతాధికారులు ప్రభుత్వం స్పందించి మేజర్ గ్రామపంచాయతీకి రెగ్యులర్గా పంచా యతీ కార్యదర్శి నియమించడం జరిగింది.





## వాసుదేవ్‌కు సన్మానం

ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం ) : మండల కేంద్రానికి చెందిన రచ్చ వాసుదేవ్ గత 60 సంవత్సరాలుగా ఆత్మకూరు, బోడుప్పల్ ప్రాంతంలో ఆయుర్వేద వైద్యం అందిస్తున్నారు. యాదగిరిగుట్టలో నిర్వహించిన పారంపర్య వైద్య మహా సంఘం ప్రథమ వార్షికోత్స వంలో రచ్చ వాసుదేవ్ ని ఘనంగా సన్మానించి వైద్య పండిత అవా ర్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు తొ్ర విష్ణు, వైద్య పండిత అవార్డును ప్రధానం చేసిన పారంపర్య వైద్య మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దొంతి యాత్రి మహా ఋషి, ఉపాధ్యక్షులు భాను ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రామంచి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ రఘుపతి పంతులు, డాక్టర్ రచ్చ లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

ప్రజాపక్షం/నార్కట్‌పల్లి : ఇటీవల అకాల మరణానికి గురైన మిత్రుని కుటుంబానికి తోటి మిత్రులు ఒకటై ఆ కుటుంబాన్ని ఆర్థిక పరంగా ఆదుకుంటు , మేమున్నామంటు ధైర్యాన్ని ఆ కుంటుబ సభ్యులకు బరోస నిచ్చారు. పట్టణంలోని జెడ్‌పిహెచ్ఎస్ 1989/90 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు పట్టణంలోని యన మల్ల శ్రీనివాస్ అకాల మరణం చెందడంతో సహచర మిత్రులు స్పందించి వారి కుటుంబానికి అండగా నిలవాలని రూ.61 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరశెట్టి నారా యణ, జినకల చంద్రయ్య, జె వెంకటేశ్వర్లు,పూల రజనీకాంత్, షణ్ముఖ చారి, బక్కులు శ్రీనివాస్, వి యాదగిరి,జి కుమార్, జి శ్రీని వాస్ చారి, ఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చెర్వుగట్టులో దుకాణాలకు వేలం

ప్రజాపక్షం/నార్కట్‌పల్లి: నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామ పంచాయతీ పరిధిలోని 8 దుకాణాలకు ఈ నెల 14న వేలం నిర్వహించనున్నట్లు చెర్వుగట్టు గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్ రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదించగలరని వివ రించారు.

## శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు

ప్రజాపక్షం/చండూరు: మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ముఖ్య అనుచరుడు నల్లగొండ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కో ఆపరేషన్ బ్యాంక్ లిమిటెడ్ డైరెక్టర్ గా ఎన్నికైనందుకు చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం అభినందనలు తెలి పారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## బిజెపిలోకి చేరికలు

ప్రజాపక్షం/దేవరకొండ; ప్రధాన మంత్రి నరేంద్రమోడీ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు ఆకర్షితులై దేవరకొండ మండలం ఉమ్మడి కొండభీమనపల్లి గ్రామ పంచాయతీ కిచెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల పలువురు కార్యకర్తలు శనివారం బిజెపి దేవరకొండ మండల అధ్యక్షులు రాములునాయక్ ఆధ్వర్యంలో బిజె పిలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్ర ఉపా ధ్యక్షులు అంకూరి నర్సింహ, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతి నిధి వినోద్ రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, జిల్లా ఉపా ధ్యక్షులు నరేందర్‌రెడ్డి, జిల్లా ఎస్సి మోర్చా ప్రధాన కార్యదర్శి అంజి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచండి



**-వన మహోత్సవంలో మొక్కలు నాటిన మంత్రి తుమ్మల**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన, ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మేయర్ పునుకొల్లు నీరజ, నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్వో సిద్దార్థ్ విక్రం సింగ్‌తో కలిసి ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ వైఎస్ఆర్ నగర్ కాలనీలో వన మహోత్సవంలో భాగంగా రెండు ఎకరాల స్థలంలో ఆర్కానట్ (వక్క) మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ వన మహోత్సవ కార్యక్రమంలో నాటిన మొక్కలకు రోజు నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఖమ్మం నగరంలో రోడ్డుకిరువైపులా డివైడర్ల వద్ద మొక్కలు నాటేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలన్నారు. రోడ్డు విస్తరణ పనులు చేసే సమయంలో చెట్లను తరలించే టెక్నాలజీని వినియోగించాలన్నారు. ప్రజలకు వాతావరణానికి ఉపయోగపడే మొక్కలు గతంలో నాటే వారని నేడు ప్రజలకు, రైతులకు ఉపయోగపడే విధంగా మోడల్ ప్లాంటేషన్‌లో పంటనిచ్చే ఆర్కానట్ మొక్కలు నాటుతున్నామన్నారు. రోడ్డు మీడియన్‌లలో వేసిన మొక్కల వల్ల ఆరోగ్యానికి ఇబ్బందులు వస్తున్న వార్తల దృష్ట్యా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పూర్తి స్థాయిలో తొలగించామని వీటి స్థానంలో మహాగని, ఆర్కానట్ మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, అర్బన్ తహసీల్దార్ సైదులు, కార్పొరేటర్‌లు లకావత్ సైదులు, కమర్తపు మురళి, వివిధ శాఖల అధికారులు, లక్కీ కిడ్స్ స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** గోదావరి వరదల పట్ల అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. శనివారం ఐడిఓసిలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గోదావరి వరదల ప్రభావం వల్ల అనేక గ్రామాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని, వంతెనలు, బ్రిడ్జీల మరమ్మత్తులు చేసి ఉంటే ఇబ్బంది తగ్గేదన్నారు. వానా కాలం సీజల్లో పారిశుధ్య పనుల బాధ్యత పంచాయితీదే అని గ్రామాల్లో పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు చేయాలని, ప్రజలు రోగాల భారిన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వరదల వల్ల విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా చూడాలని, ప్రాణనష్టం, ఆస్థినష్టం, పశు నష్టం జరగకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. సాగర్ కెనాల్ ద్వారా కొత్తగూడెం, ఖమ్మం నియోజకవర్గాల్లోని పంటభూములకు సాగునీరు అందిస్తామని చెప్పారు.సాగర్ కెనాల్‌కు నీరు లేకపోవడం వల్ల అక్కడి పంటలు ఎండిపోతుండటంతో సీతారామ ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేశామని, అదే విధంగా త్వరలో సత్తుపల్లి, పెనుబల్లి, వైరా మండలాలకు కూడా సాగునీరు అందేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాబోయే రోజుల్లో ప్రతీ ఎకరాకు నీరందించి పుష్కలమైన పాడిపంటలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కేరాఫ్ అడ్రస్‌గా ఉండేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎంఎల్ఏ రామ్‌దాస్ నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్‌పి రోహిత్ రాజ్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి సహకరించండి

**- చెక్కుల పంపిణీ సభలో ఎమ్మెల్యే కూనంనేని**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** కొత్తగూడెం నియోజకవర్గాభివృద్ధికి మీ సహాయ సహకారాలు అందించి కృషి చేయాలని కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం కొత్తగూడె ంక్లబ్‌లో కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మీ హయాంలో అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించారని, కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సహకరించాలన్నారు. విమానాశ్రయం ఏర్పాటు విషయంలో జాప్యం జరుగుతోందని, సాంకేతిక సమస్యలు తలెత్తడంతో పెండింగ్‌లో పడిందని, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి విమానాశ్రయం ఏర్పాటుకు చొరవచూపాలన్నారు. ఇప్పటికే నవోదయ స్కూల్ వచ్చిందని, సైనిక్ స్కూల్, ఎర్త్ యూనివర్సిటీ అవసరముందని అన్నారు. జిల్లాకు చెందిన అనేక మంది జాతీయ, అంతర్జాతీయ వేదికలపై మెరుస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకుని జిల్లాలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి నందించాలన్నారు. ఎన్ఎండిసిలో ఉత్పత్తి పునరుద్ధరణకు సహకరించాలన్నారు. నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నామని, గిరిజన రైతులు, రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటులేక పెట్టుపడులు కూడా రావడం లేదన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పంటలకు సరైన మద్దతు ధర కేంద్రం నిర్ణయించేలా కేంద్రమంత్రులతో చర్చించి చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర నిధులు రాకకు మీ వంతు కృషి చేస్తే మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధి ఫలాలు అందిచవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఐ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆ ఐదు పంచాయతీలు భద్రాచలంలో కలపాల్సిందే..

**- పారిశ్రామిక జిల్లాను మరింత ముందుకు తీసుకెళతాం**

**- విమానాశ్రయ ఏర్పాటుకు కృషి**

**- విలేకరుల సమావేశంలో రేణుకాచౌదరి**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రాలో విలీనమైన ఐదు పంచాయితీలను తిరిగి తెలంగాణకు ఇవ్వాల్సిందే అనే రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆమె కొత్తగూడెం క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర విభజన సమయంలో ఆటు కలిసిన పంచాయితీలతో భద్రాచలం అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పంచాయితీలను బిజెపి ప్రభుత్వం తిరిగి తెలంగాణకు ఇవ్వాలన్నారు. దీనిపై గతంలోనే తాను స్వయంగా ఆందోళన చేసినప్పటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని, తిరిగి మరోసారి దీనిపై కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకు పాల్వంచ పారిశ్రామిక ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని, ప్రధానంగా పారిశ్రామిక జిల్లా అయిన కొత్తగూడెం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పలు కారణాలతో విమానాశ్రయ ఏర్పాటు వెనకకు పోయిందని, కేంద్రమంత్రితో చర్చించి విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేయనున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపేదలకు న్యాయం చేసేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, అర్హులందరికీ సంక్షేమఫలాలు అందుతాయని హామీ ఇచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావుతో పాటు పలువురు కాంగ్రెస్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ ఏదైనా తగ్గేదేలే..!



**-స్థానిక ఎన్నికలపై ముందస్తు వరాలు**

**-భార్యలను బరిలో దింపేందుకు కసరత్తు**

**-పట్టుకోసం కుల సంఘాలతో అంతర్గత ఒప్పందాలు**

**-సర్పంచ్‌కు సై అంటున్న ఎమ్మెల్యేలు**

**ప్రజాపక్షం/వైరా:** రాజకీయంగా ఇప్పటివరకు నిశ్శబ్దంగా ఉన్న పల్లెల్లో జిల్లావ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల వేడి ప్రారంభమైంది. గ్రామాల్లో ఎక్కడ చూసినా ఏ పార్టీ నుంచి ఎవరెవరు బరిలో ఉంటారో అనే చర్చలు జోరందుకున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ రెండు, మూడు రోజుల్లో రానుంది అనే నేపథ్యంలో గ్రామాల్లో రాజకీయ సందడి నెలకొంది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు అందుకు తగ్గట్లు ఎవరికి వారే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వివిధ వర్గాల ప్రజలను, కుల సంఘాల నాయకులను కలుస్తూ తమకు మద్దతు ఇవ్వాలని అడుగుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పుడు, అప్పుడు అంటూ ఊరిస్తూ వస్తుండడంతో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులతో పాటు ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు ఎదురుచూస్తున్నారు. అధికార పార్టీతో పాటు అన్ని పార్టీల్లోను స్థానిక సంస్థల్లో టిక్కెట్ల కేటాయింపు ఎలా ఉంటుందనే ఉత్కంఠత నెలకొంది. ఏ క్షణమైనా రిజర్వేషన్ల ఖరారుపై ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది.

### కుల సమీకరణల కోసం అండర్ గ్రౌండ్ వర్క్...

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు పల్లెల్లో ప్రజల ఆదరణ మద్దతు పొందేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు మాత్రం ఇప్పటికే కుల సంఘాల నేతలను కలుస్తూ అండర్ గ్రౌండ్ వర్క్ పూర్తి చేసుకుంటున్నారు. పళ్ళు, కుల సంఘాల నేతలతో మాట్లాడుకొని కమిట్‌మెంట్‌లు కూడా చేసుకుంటున్నారు. జిల్లాలోని దాదాపు అన్ని మండలాల్లోని మేజర్ గ్రామపంచాయతీల్లో సర్పంచ్ సీటు పవర్ ఫుల్గా మారడంతో ఈసారి ఆ సీట్లో కూర్చునేందుకు ఆశావాహులు అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధపడుతున్నారు.


### అడ్వాన్సులు ఏర్పాటు..?

గ్రామపంచాయతీల్లో గట్టి పోటీ పోటీ తప్పదన్న ప్రచారం జరుగుతుంది. హేమాహేమీలు ఈసారి స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతుండడంతో చాలాచోట్ల గట్టి పోటీ జరగనుంది. ఈ క్రమంలో ఎవరికి వారే అడ్వాన్స్ ఏర్పాట్లు నిమగ్నం అయ్యారు. చదువుకున్న మేధావులు, రాజకీయంలో కొనసాగుతూ వస్తున్న వారు కుల సంఘాల ఆర్థికంగా బలంగా ఉన్న యువత, దీర్ఘకాలంగా పెద్దలతో పాటు పలుకుబడి కలిగిన వారిని ముఖ్యంగా యువతను కలుస్తూ వారి మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.

### పోటీలో తగ్గేదేలే...

పంచాయతీ ఎన్నికల్లో ఎంత ఖర్చయినా పెట్టేందుకు వెనుకాడని ఆశావాహులు చాలామంది ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లే ఉంటాయా, లేక మారుతాయా? అన్న టెన్షన్‌లో ఉన్నారు. రిజర్వేషన్లు మారకుండా అవే రిజర్వేషన్లు కొనసాగితే మాత్రం బరిలో మేముంటాం. రిజర్వేషన్లు మారి లేడీ రిజర్వేషన్ కలిసొస్తే భార్యలను సైతం ఎట్టి పరిస్థితులోల పోటీలో దింపాలన్న పట్టుదలతో ఉన్నారు. ఎవరికి వారే పోటీ నుంచి తగ్గేదే లేదంటూ సవాల్ విసురుతున్నారు.

# శాంతిస్తున్న గోదావరి



**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచలం వద్ద గోదావరి శాంతిస్తోంది. ఎగువ నుండి నీరు భారీగా విడుదల కావడంతో శనివారం మధ్యాహ్నం నాటికి 41.03 అడుగులకు చేరుకుంది. అక్కడి నుండి రెండు గంటల పాటు నిలకడగా మారి నెమ్మదిగా శాంతిస్తోందని, దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికే మంత్రులు గోదావరి వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేస్తున్న నేపథ్యంలో గోదావరి వరద తగ్గటంతో కొంత ఊరటనిచ్చింది. ఎగువన వర్ష సూచన లేకపోవడంతో పాటు గోదావరి ఉపనదులైన ఇంద్రావతి, ప్రాణహిత ఇన్‌ఫ్లో తగ్గడంతో గోదావరి శాంతిస్తోంది.

# కెఎల్ఆర్‌కు నివాళులర్పించిన కూనంనేని



**ప్రజాపక్షం/పాల్వంచ :** కేఎల్ఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు కె లక్ష్మారెడ్డి ఘాట్ వద్ద ఎంఎల్ఏ కూనంనేని శనివారం నివాళ్లర్పించారు. స్థానిక కేఎల్ఆర్ ఫార్మసీ కాలేజీలో కేఎల్ఆర్ 14వ వర్థంతి జరిగింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పేదలకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించేందుకు పలు కళాశాలలను ఏర్పాటు చేసిన కేఎల్ఆర్ చిరస్మరణీయులన్నారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదానం చేస్తున్న వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు యడవల్లి కృష్ణ, కొత్వాల శ్రీనివాసరావు, చావా లక్ష్మీనారాయణ, కేఎల్ఆర్ కుటుంబీకులు గోవిందరెడ్డి, శంకర్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, విద్యా సంస్థల చైర్ పర్సన్ నాగమణి, డైరెక్టర్లు సిద్దార్థరెడ్డి, స్నేహిత్ రెడ్డి, సింధు రెడ్డి, మురళీ ప్రసాద్, కాశీవిశ్వనాథం, కళాశాలల ప్రిన్సిపళ్లు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.